క్లుప్తంగా

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



సుభాష్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు డిమాండ్‌చేశారు. ఈమేరకు శనివారం ఆయన అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. నాగరాజు జిల్లా గౌరవాధ్యక్షుడు బొబ్బిలి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళీ, జిల్లా కార్యదర్శులు శివకుమార్ ముదిరాజ్, నరేందర్, సురేష్, శ్యాం, నవాతే ప్రతాప్, తివిటి చైతన్య చంద్ర, అమంద్ ప్రవీ ణ్ కుమార్, శివ పాల్గొన్నారు.

వర్సిటీలకు వీసీలను నియమించాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్–ఛాన్స్‌లర్లను వెంటనే నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా వీసీలను నియమించాలన్నారు. యూనివర్సిటీల కన్వీనర్ మమత, నాయకులు విఘ్నేష్, దీపిక, శివ, దినేష్, లక్ష్మన్, సాయి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట



నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దాలో శనివారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు గ్రామాలకు వెళ్లి, రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రూరల్ ఆపరేషన్ డీఈ ఉత్తం, ఏడీ బాలేష్ కుమార్, ఏఈ శంకర్ గౌడ్, సిబ్బంది అజార్, అంజయ్య, రమేష్, గంగాసింగ్, పాల్గొన్నారు.

డిచ్‌పల్లి సీఐ బదిలీ రద్దు!

ఖలీల్‌వాడి: డిచ్‌పల్లి సీఐ మల్లేశ్‌ను బదిలీ చేస్తూ రెండు రోజుల క్రితం ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో కామారెడ్డి స్పెషల్ బ్రాంచ్ సీఐ–2 తిరుపతయ్య డిచ్‌పల్లికి బదిలీ అయ్యారు. కాగా సీఐ మల్లేశ్ ఏడాది కాకుండానే బదిలీ కావడంపై చర్చనీయాంశంగా మారింది. దీంతో కొంత మంది కాంగ్రెస్ నేతలు సీఐ మల్లేశ్‌ను బదిలీ చేయొద్దని ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బదిలీ ఆగినట్లు సమాచారం.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




నిజామాబాద్‌నాగారం: నగరంలో శుక్రవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, చెన్న రవీంద్రనాథ్ గుప్తా, కోశాధికారి రాఘవేంద్రబాబుతో పాటు మిగతా కార్యవర్గంతో క్లబ్ జిల్లా ఏరియా కో–ఆర్డినేటర్ యాదగిరి ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా పూర్వ గవర్నర్ లక్ష్మి, పెంటయ్య, బసవేశ్వరరావు, వీరేశం, ప్రతినిధులు అనిల్ పటేల్, ద్వారకాదాస్ అగర్వాల్, విజయానంద్, నర్సింహరాజు, కరిపె రవీందర్, గురుప్రసాద్, గంగాదాస్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

నిజామాబాద్‌నాగారం: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6న నగరంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని మున్సిపల్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. నగరంలో శనివారం కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈమేరకు నిర్వహించే ధర్నాను కార్మికులు జయప్రదం చేయాలన్నారు. రమేష్ బాబు, భూపతి, ఏక్‌నాథ్, సంతోష్ ఉన్నారు.

'శత వసంతాల' సన్మానం



నిజామాబాద్ నాగారం: నగరానికి చెందిన రాపెల్లి నర్సమ్మకు వందేళ్లు నిండిన సందర్భంగా శనివారం కుటుంబ సభ్యులు సన్మానించారు. ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఆమె కుమారుడు రాపెల్లి గురుచరణం, బాగేందర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం' జయప్రదం చేయాలి

- ఈనెల 5నుంచి 9వరకు నిర్వహణ
- మోపాల్ మండల ప్రత్యేకాధికారి సురేశ్‌కుమార్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సురేశ్‌కుమార్ తెలిపారు. మండలకేంద్రంలోని రైతువేదికలో శనివారం 'స్వచ్ఛదనం–పచ్చదనం'పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సురేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఈనెల 5నుంచి 9వరకూ కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. 5న గ్రామసభలు నిర్వహించి ప్రత్యేక ర్యాలీలు నిర్వహించాలని, 6న తాగునీరు, వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. 7న కాల్వలు, లోతట్టు ప్రాంతాలు, గుంతలు పూడ్చేయడం, 8న ఆరోగ్యం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం, 9న ప్రభుత్వరంగ సంస్థలు, పరిసరాలు శుభ్రం చేయాలని సూచించారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంపీడీఓ రాములు, ఎంపీఓ కిరణ్‌కుమార్, పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛదనం–పచ్చదనంపై అవగాహన సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి నాగోరావు మాట్లాడుతూ.. ఈనెల 5నుంచి 9వరకు గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. ఎంపీడీవో తారాచంద్, సూపరిండెంట్ లక్ష్మీపతి, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, జీపీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదదర్శులకు 'స్వచ్ఛదనం–పచ్చదనం'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఆత్మ పీడీ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ.. కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి, విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఏవో దేవిక, ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.



మోపాల్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు



సిరికొండలో మాట్లాడుతున్న నాగోరావు



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న తిరుమల ప్రసాద్

నగరంలో ప్రణాళిక..

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ఈనెల 5నుంచి 9వరకు 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంద మకరందు తెలిపారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించడం కోసం, సీజనల్ వ్యాధులు నివారణ కోసం ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం చేపట్టిన కార్యకలాపాలు నిరంతరం కొనసాగుతాయన్నారు.

మొదటి రోజు..
నగరంలోని 60 డివిజన్‌లలో డివిజన్ల వారీగా స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ప్రారంభించనున్నారు. కార్యక్రమ ఆవశ్యకతను ప్రజలకు సిబ్బంది వివరిస్తారు.

రెండవ రోజు..
తాగునీరు, వర్షపు నీటి సంరక్షణపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తారు.

మూడవ రోజు..
నగరంలోని మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను శుభ్ర పరుచుట, గుంతల్లో నీరు నిల్వ లేకుండ చర్యలు చేపడుతారు.

నాలుగవ రోజు..
సీజనల్ వ్యాధులు, ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

ఐదవ రోజు..
ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం చేయాలి. ఇందులో ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులు, ఉద్యోగుల భాగస్వామ్యం చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

తల్లిపాలు శిశువుకు అమృతతుల్యం





గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న అధికారులు.. బోర్గాం(పి)లో..

డిచ్‌పల్లి/మోపాల్/సిరికొండ: శిశువుకు తల్లిపాలు అమృతం వంటివని అంగన్‌వాడీ అధికారులు, టీచర్లు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నడిపల్లి, గాంధీనగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వినీత్ పాల్గొని, మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యదర్శి నిట్టు కిషన్ రావు, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, భాగ్యలక్ష్మి, అమీనాబేగం, ఖతిజా, ఏఎన్ఎం సుజాత ఉన్నారు. సిరికొండ మండలంలోని న్యావనంది, నర్సింగ్‌పల్లి, పెద్దవాల్గోట్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సిబ్బంది అన్నప్రాసన చేశారు. భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. నగరశివారులోని బోర్గాం(పి), ఆర్యనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి సీడీపీవో నందిని వివరించారు. సూపర్‌వైజర్ శ్రీప్రియ, సిబ్బంది సంతోష్‌కుమార్, స్వామి, సులోచన, సుకన్య పాల్గొన్నారు.

సంక్షిప్తం

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

జక్రాన్‌పల్లి: ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శనివారం జక్రాన్‌పల్లిలో వారు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు శ్యామ్, వెంగళ్‌రావు, పిల్లి గంగారాం, నట్ట బావన్న, బర్ల శ్రీను, దప్పు భూమన్న, పిల్లి సుమన్, నర్సయ్య, కనక శ్రీదిప్, దిలిప్, మధు, ఎర్రన్న, రమేష్, రాకేష్, సంజయ్ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు

ఇందల్వాయి: మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ విద్యాలయంలో 8, 9వ తరగతులలో ఖాళీలకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గత విద్యార్థులు ఈ నెల 5న సంబంధిత ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.వివరాలకు 6300755249, 9949685415ను సంప్రదించాలని తెలిపారు.

పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు అభినందన

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జీజీహెచ్‌లో అసోసియేట్ ప్రొఫెసర్లు పలువురు ప్రొఫెసర్లుగా పదొన్నతి పొందారు. రేడియాలాజీ విభాగంలో మధుసూధన్‌రెడ్డి, జనరల్ సర్జన్ విభాగాంలో నిమ్మల బాల్‌రాజ్‌లు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. వీరితో పాటు గైనిక్ విభాగంలో మరో ఇద్దరు డాక్టర్లు వరంగల్, సిద్దిపేట్ నుంచి పదొన్నతిపై ప్రొఫెసర్లుగా వచ్చారు. ఈసందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ బివి నాగ మోహన్ వారిని అభినందించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్ సైతం వారిని అభినందించారు.

బదిలీ అయిన ఉద్యోగులకు సన్మానం

సుభాష్‌నగర్: నగరంలోని ఏఎంసీలో శనివారం ఇటీవల బదిలీ అయిన గ్రేడ్–2 సెక్రటరీ విజయ్‌కిషోర్, గ్రేడ్–3 సెక్రటరీ దూమ్యా నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ రాజుకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం ఉపాధ్యక్షుడు ఎంబీ నరేందర్ హాజరై, మాట్లాడారు. ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వ్యక్తిని గుర్తించి త్వరలోనే సంఘం తరపున కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బదిలీ అయిన ఉద్యోగులను సన్మానించారు. ఉద్యోగులు జీవన్‌రెడ్డి, మధు, కిషన్, సిబ్బంది శంకర్‌దాస్, గురుదాస్‌రెడ్డి, పంచరెడ్డి నవీన్, శ్రీనివాస్, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల నిరసన

ఖలీల్‌వాడి: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ శనివారం నగరంలో వామపక్షనేతలు ఇజ్రాయిల్ దేశ అధ్యక్షుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు రమేష్ బాబు, వనమాల కృష్ణ, ఆకుల పాపయ్య, పెద్ది వెంకట్ రాములు, సుజాత, కటారి రాములు, విగ్నేష్, శివ, గంగాధర్, సుధాకర్, గోదావరి, సంధ్య, మురళి పాల్గొన్నారు.

నిజాయితీ చాటిన ట్రాఫిక్ పోలీసులు



ఖలీల్‌వాడి: నగరంలోని కోర్టు చౌరస్తాలో శుక్రవారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఏఎస్సై బీబీఎస్ రాజు, స్వామిగౌడ్ , హెడ్‌కానిస్టేబుళ్లు శేఖర్‌బాబు, ఫయాజుద్దీన్‌లకు రోడ్డు మీద ఓ హ్యాండ్‌బ్యాగ్ కనిపించింది. అందులో రూ.10 వేలు, కొన్ని ఎల్ఐసీ పాలసీలు ఉన్నాయి. బ్యాగ్ మోపాల్ మండలంలోని కులాస్‌పూర్ గ్రామానికి చెందిన మంజులకు చెందినదిగా గుర్తించారు. దీంతో బ్యాగును ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ వెంకటనారాయణ ఆమెకు అందించారు. ట్రాఫిక్ పోలీసులను ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం: తైక్వాండో జాతీయస్థాయి టోర్నీకి జిల్లా క్రీడాకారులు శనివారం తరలివెళ్లారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు బంగారు పతకాలు సాధించారు. విశాఖపట్నంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు తరలివెళ్లినట్లు కోచ్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా తీజ్ సంబురాలు



నిజామాబాద్ రూరల్: మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గిరిపుత్రులు శనివారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. యువతులు గోధుమలు పోసిన బుట్టలను తలపై ధరించి, ఊరేగింపు నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, బుట్టలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

తెయూ సమాచారం..

కొనసాగుతున్న డిగ్రీ వన్‌టైం చాన్స్ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో కొనసాగుతున్న డిగ్రీ వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ 5, 6వ సెమిస్టర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ శనివారం తెలిపారు. గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్(నిజామాబాద్), ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజ్(కామారెడ్డి), ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్(బాన్సువాడ), ప్రభుత్వ డిగ్రీ కాలేజ్(ఆర్మూర్) పరీక్షా కేంద్రాల్లో ఉదయం నిర్వహించిన పరీక్షకు ముగ్గురు విద్యార్థులకు ముగ్గురు హాజరయ్యారు.

పరీక్ష ఫీజు చెల్లించండి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బీపెడ్ 2, 4వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫీజు ఈ నెల 13వరకు చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ శనివారం తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో ఈ నెల 14వరకు చెల్లించే అవకాశం ఉందన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి టీటీసీ పరీక్షలు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలను ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు డీఈవో దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

పీజీ పరీక్షల్లో 20 మంది గైర్హాజరు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో కొనసాగుతున్న పీజీ ఇంటిగ్రేటెడ్, పీజీ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల్లో శనివారం 20 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉదయం నిర్వహించిన పరీక్షలో 166 మందికి 146 మంది హాజరు కాగా 20 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం తెయూ మెయిన్ క్యాంపస్‌లో నిర్వహించిన పరీక్షల్లో నలుగురు విద్యార్థులకు నలుగురు హాజరయ్యారు.

ప్రభుత్వ కృషి అభినందనీయం

ఇందల్వాయి: విద్యారంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పీఆర్టీయూ జిల్లాశాఖ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. సీఎంకు కృతజ్ఞత తెలిపేందుకు శనివారం మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు కూడా విద్యారంగం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. వెంకటేశ్ గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, భార్గవ, జయానంద్‌రావు, శ్రీనివాస్, సాయి, విజయ, వంశీ ఉన్నారు.

హామీలను నెరవేర్చాలి

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఉత్తర మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన వారికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టుకునేందుకు రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నాయకులు గణేష్, లింగం, గోదావరి, సంధ్యారాణి, గీత, అమూల్య, మహిపాల్, నసీర్, సృజన్, హన్మండ్లు, ఫర్జానా, లక్ష్మీ, రాజు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలని మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, సహాయకార్యదర్శి సాయాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రామేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సుధాకర్, కిషన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోవలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

- గ్యారంటీలు, డిక్లరేషన్లకు బడ్జెట్‌లో గాడిద గుడ్డే
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తోవలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పోతుందని, భవిష్యత్‌లో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గ్యారంటీలు, డిక్లరేషన్లకు బడ్జెట్‌లో ప్రభుత్వం పెట్టింది గాడిద గుడ్డే అని విమర్శించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటే ఎమర్జెన్సీ గుర్తుకొస్తుందని, తెలంగాణలో కూడా ఎమర్జెన్సీ తెస్తారేమోనని ఆరోపించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు, ప్రశ్నిస్తే నిర్బంధాలు, డ్రగ్స్‌కు అడ్డాగా రాష్ట్రం మారిందన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి యావత్ తెలంగాణ ప్రజల కళ్లల్లో ప్రభుత్వం కారం కొట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ రాజకీయ నిరుద్యోగులకు కులానికో కార్పొరేషన్ పెట్టి పదవులు ఇచ్చిందని, కానీ కార్పొరేషన్ అభివృద్ధికి ఒక్క రూపాయి బడ్జెట్‌లో పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23శాతం నుంచి 42శాతానికి రిజర్వేషన్లు పెంచుతామన్న హామీని వెంటనే అమల్జేయాలని డిమాండ్‌చేశారు. ఖిల్లా రామాలయ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. అర్బన్‌లో రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా మారాయని ఆరోపించారు. ప్రజలు తిరస్కరించిన కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజకవర్గ నిధులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, మల్లేష్ యాదవ్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, సాయివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

ఖలీల్‌వాడి: పోలీసు అధికారులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మహ్మద్ రహీమోద్దీన్, భూసారపు రాజేష్‌గౌడ్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని జిల్లా కోర్టులో శనివారం భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టాలపై పోలీస్ అధికారులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అవగాహన కల్పించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ.. ఇక నుంచి ప్రతి కేసులు నూతన చట్టాల ప్రకారం చార్జిషీట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవిరాజ్, రాజారెడ్డి, బంటు వసంత్, పోలీసు, అటవీశాఖ, అబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళలు స్వేచ్ఛ కోసం పోరాడాలి



నగరంలో మాట్లాడుతున్న పిట్ల సరిత

ఖలీల్‌వాడి: సమాజంలో సగభాగం అయిన మహిళలు నేటికీ తమ స్వయం నిర్ణయాధికార స్వేచ్ఛను పొందడం లేదని, అందుకోసం పోరాడాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత పిలుపునిచ్చారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో శనివారం నిర్వహించిన పీవోడబ్ల్యూ మహాసభలకు ఆమె హాజరై మాట్లాడారు. దేశంలో మనువాద భావజాలం మరింత ప్రమాదకరంగా ముందుకు వస్తుందని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, జిల్లా ప్రతినిధులు భారతి, అనంత, సబిత, లక్ష్మి, మానస, స్వప్న, సురేఖ, రేఖ, గంగ రాజ్యలక్ష్మి, సంజన, జన్నారపు రాజేశ్వర్, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మహిళలు నిరంతరం సమాజంలో అసమానతలు, వివక్షత, లైంగిక వేధింపులకు , అత్యాచారాలకు, చివరికి హత్యలకు గురవుతున్నారని పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు సుప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వివక్షత లేని సమాజం, మహిళా హక్కుల రక్షణ కోసం పీవోడబ్ల్యూ పోరాడుతూనే ఉందన్నారు. మోపాల్ మండల కేంద్రంలో నేడు 7వ మహాసభ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. శైలజ, రజిత, సుప్రియ, నర్సవ్వ, సుమలత, లాస్య పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,400	వెండి (కిలో)	89,000
22 క్యారెట్స్	67,710		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	35	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	ఉషా పరిణయం (తెలుగు) - 10.40, కల్కి 2898 2డీ (తెలుగు) - 1.30, రాయన్ (తెలుగు) - 4.50, అలనాటి రామచంద్రుడు (తెలుగు) - 7.40, తిరగబడరసామీ (తెలుగు) - 10.35
స్క్రీన్-3	డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 1.30, శివంభజే (తెలుగు) - 4.40, 10.40, కల్కి-2898 ఏడీ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్ -4	లాలీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)